# తెలంగాణ కిరణం

శుక్రవారం, ఆగష్టు 16, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 14 సంచిక : 91 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## గెలుపు పొందు వరకూ అలుపు లేదు మనకు

### - ఎర్రకోట నుంచి భవిష్యత్ ప్రణాళిక వివరించిన ప్రధామంత్రి మోదీ



**న్యూఢిల్లీ** ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో నెలకున్న పరిస్థితులతో పాటు దేశంలోని పలు అంశాలను ప్రధాని ప్రస్తావించారు. మూడవసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఒక పార్టీకి ప్రజలు కల్పించారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాల్లో తనకు ఒకే ఒక సందేశం కనిపిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికి సేవ, ప్రతి కుటుంబానికి సేవ, ప్రతి ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు చేరుకోవాలనే సందేశం ప్రజలు ఇచ్చారన్నారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు తాను కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన కష్టాల మధ్యే భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పుడే దేశానికి దిశానిర్దేశం చేసినట్లన్నారు. నేడు దేశం మొత్తం త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని ప్రతి ఇంటిలో మూడు రంగుల జెండా ఎగురుతోందన్నారు. కులము, ఎక్కువ తక్కువ తేడా లేదు అందరూ భారతీయులేనని సందేశాన్ని చాటిచెప్పామన్నారు.ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు మోదీ. ప్రతి పని, సౌకర్యం కోసం ప్రభుత్వానికి చేయి చాచే పని లేదన్నారు ప్రధాని మోదీ. నేడు ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి నీరు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. ఇవి చిన్నచిన్నవే అయినా ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన

2లో ▶

## బీఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆగం చేసింది

### - గోల్కొండ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో రేవంత్ రెడ్డి




**హైదరాబాద్** గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక వడ్డీలకు రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారీ భారాన్ని మోపిందని సీఎ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన గోల్కొండో జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అధిక వడ్డీకి రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారం మోపలేమని చెప్పారు. రాష్ట్ర అప్పులను ఒక విధానంలో పెట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఈ విషయంలో ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా తను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాయని సీఎం తెలిపారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో చర్చలు రాష్ట్ర అభివృద్ధికి తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయాన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అధిక వడ్డీ రేట్లతో నిధులు రుణాలు తీసుకోవడం, ప్రజలపై భారీ భారం పడటం వంటి తప్పులను తమ ప్రభుత్వం చేయదన్నారు. తెలంగాణ ఏర్పడే సమయంలో మొత్తం రాష్ట్ర అప్పు రూ .75,577 కోట్లుగా ఉండేదని.. ఇది గత ఏడాది డిసెంబర్‌లో రూ .7 లక్షల కోట్లకు పెరిగిందన్నారు.ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికంపై శ్వేతపత్రాన్ని విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి కూడా తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది. గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ శిథిలావస్థలో ఉందన్నారు. ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొంటున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పి వి నరసింహారావు దేశ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణను కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, పేదలకు రూ .10 లక్షల ఆరోగ్య శ్రీ హెల్త్ స్కీమ్, వంట

2లో ▶

## ఇంత దిక్కుమాలిన సీఎం ఎవరూ లేరు

### - రేవంత్‌కు హరీశ్ రావు కౌంటర్



**హైదరాబాద్** తెలంగాణలో రైతుల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. తాము రుణమాఫీ గడువులోగా పూర్తి చేసినందున అన్న మాట ప్రకారం హరీశ్ రావు రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి గురువారం వైరా సభలో అన్నారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు."రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించలేడు అనే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గాని, తెలంగాణ చరిత్రలో గాని ఇంతగా దిగజారిన దిక్కుమాలిన ముఖ్యమంత్రి ఇంకెవరూ లేరు. అబద్దం కూడా సిగ్గుపడి మూసిలో దుంకి ఆత్మహత్య చేసుకునేలా ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తన. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడక పోగా, నిస్సిగ్గుగా బిఆర్ఎస్ మీద నామీద అవాకులు చెవాకులు పేలాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తాన్నన్నది రేవంత్ రెడ్డే.

2లో ▶

## సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను ప్రారంభం

### - ప్రజలకు అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి - 3.29 లక్షల ఎకరాలకు నీరు - నెరవేరిన ఏళ్లనాటి కల



**భద్రాద్రి కొత్తగూడెం** సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించి రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారు. ప్రారంభోత్సవ అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టు పూర్తి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఇది తమ ప్రభుత్వ విశ్వసనీయతకు గుర్తింపుగా ఆయన పేర్కొన్నారు ప్రాజెక్టుల మీద సమగ్రంగా చర్చించామని వివరించారు. నల్గొండ జిల్లాలో చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల డిజైన్ పేరుతో వేలకోట్లు దండుకుందన్నారు. కేసీఆర్, హరీష్ రావు బోగస్ మాటలు చెప్పారని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలని కెసిఆర్ ఎప్పుడూ అనుకోలేదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలను వదిలారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, రాజీవ్ కెనాల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించగా, కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. మరోవైపు అశ్వాపురం మండలం కొత్తూరులో సీతారామ ప్రాజెక్ట్ మొదటి పంపు హౌస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ములకపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.సీతారామ ప్రాజెక్టు కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించే అవకాశం ఏర్పడనుంది. ఈ పథకం కింద దాదాపు 3.29 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు మీరు ఇవ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

2లో ▶

## స్కిల్ యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

### - ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా గారు నియమితులు అయ్యారు. ప్రముఖ విద్యా వేత్త శ్రీనివాస సి.రాజు ఈ యూనివర్సిటీకి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా, కో-చైర్మన్ హోదాలో నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆనంద్ మహీంద్రా ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన మహీంద్రా గ్రూపు సంస్థలకు చైర్మన్‌గా ఉన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (ఆసియా-పసిఫిక్ అడ్వయిజరీ బోర్డు), హార్వర్డ్ గ్లోబల్ అడ్వయిజరీ కౌన్సిల్ అడ్వయిజరీ కమిటీ, ఆసియా బిజినెస్ కౌన్సిల్ వంటి అనేక ప్రతిష్టాత్మక సంస్థలకు సభ్యుడిగా ఉన్నారు. పద్మభూషణ్ తో పాటు ఆయన అనేక అవార్డులు అందుకున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమైన సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి చైర్‌పర్సన్ గా కొనసాగాలను కోరిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది.

## రుణమాఫీ చేసేశాం, హరీష్ రాజీనామా చెయ్యి

### - రైతు రుణమాఫీ మూడో విడతకు నిధులు విడుదల - వైరాలో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు - హరీష్ రావు రాజీనామా చేయాలంటూ డిమాండ్

**ఖమ్మం** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫీని రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేసింది. ఇప్పటికే రెండు దఫాల్లో లక్షన్నర వరకు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ ఆగస్టు 15వ తేదీన ఖమ్మం జిల్లా వైరా వేదికగా మూడో దఫాలో రెండు లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీకి నిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15లోపు రెండు లక్షల మేర ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట మేరకు రుణాలు మాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే తాను మాట ఇచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన సవాలును రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తే సిద్ధిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారని తెలిపారు. అయితే తాము ఇచ్చిన మాట మేరకు 2 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేశామని చీమూ నెత్తురు ఉంటే హరీష్ రావు రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. "నీ మామ కేసీఆర్‌లాగే నీకు కూడా సిగ్గులేదనుకుంటే ఏట్ల దుంకి సావు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హరీష్ రావు ఛాలెంజ్ చేసినట్టుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యి సిద్ధిపేటకు పట్టిన పీడ విరగడవుతుంది. నువ్వు ఎలాగూ రాజీనామా చేయవని నాకు తెలుసు కానీ. హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చిన ముక్కు నేలకు రాసి రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కాంగ్రెస్‌కు సవాల్ విసిరి తప్పు చేశానని ఒప్పుకుని రైతులకు క్షమాపణ చెప్పు. లేదంటే రాజీనామ చెయ్యి. సిద్దిపేటలో నువ్వు ఎట్లా గెలుస్తావో నేను చూస్తా." అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.8 నెలల్లోపే 2 లక్షల రుణమాఫీని అమలు చేసిన చూపించామన్నారు రేవంత్ రెడ్డి. మరోవైపు రుణమాఫీ హామీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాలుగా స్వీకరించారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేకున్నా

2లో ▶



# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**- ప్రభుత్వ కార్యాలయాల యందు ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

**- స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలలో ఘనంగా పలు - సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ**



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల యందు ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ముందుగా తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ల యందు ఎస్సైలు తమ పోలీస్ సిబ్బందితో కలసి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన దుగ్గలలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,ఆర్ఐ సుధాకర్ రెడ్డి,మండల సర్వేయర్ గాది లింగప్ప మరియు మండల వీఆర్వో,సర్వేయర్ల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో సావిత్రి, ఎంపీపీ ఎర్ర నాగప్ప,కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు,కస్తూరిబా పాఠశాల,తుగ్గలి గ్రామ సచివాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి,గ్రామ సర్పంచ్ రవి ఎంపీటీసీ రాజు,విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,గ్రామ సర్పంచ్ ఓబులేసు,ఎంపీపీ ఎర్ర నాగప్ప,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బాలన్న,ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర లు జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం 2023-24 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ చాటి మొదటి ముగ్గురు అనిత కు 2500 రూపాయలు, చరిత కు 1500 రూపాయలు, అభిషేక్ కు 1000 రూపాయల నగదు బహుమతులను గుంత రఘు,మిద్దె రవి లు అందజేశారు.అదేవిధంగా పెండేకల్లు ఆర్ఎస్,రామలింగాయ పల్లె, పగిడి రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు ఉపాధ్యాయులు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.అదేవిధంగా ఉపాధి కార్యాలయం నందు,వెలుగు కార్యాలయం నందు,తుగ్గలి ప్రాథమిక వైద్యశాల యందు,తుగ్గలి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం నందు అధికారులు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.అదేవిధంగా ఉపాధ్యాయులు పాఠశాలలలోని విద్యార్థుల ప్రతిభను పెంపొందించడం కొరకు వ్యాసరచన పోటీలను నిర్వహించి,సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జొన్నగిరిలోని గల ఉప్పర్లపల్లె సొసైటీ కార్యాలయం నందు సీఈవో గిడ్డయ్య గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తమ కార్యాలయ సిబ్బందితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యా కమిటీ చైర్మన్ లు,ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు,వివిధ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భట్టి మాటలు - వట్టి మాటలు

**- అన్నింటికీ గత ప్రభుత్వాలే కారణమా? - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**జగిత్యాల** : :జగిత్యాల జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల అస్వస్థత పై మంగళవారం పెద్దపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు వట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల లాగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు ఈ స్థితిలో ఉండడానికి గత ప్రభుత్వాల వైఫల్యమే కారణమని అధికారంలోకి వచ్చినాక తొమ్మిది నెలల తర్వాత కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలం చెందినందువలనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్న విషయం బట్టి విక్రమార్క మర్చిపోకూడదు అన్నారు. తొమ్మిది నెలల తర్వాత కూడా గురుకుల పాఠశాలల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పౌష్టిక ఆహారం కనీస వసతుల లేమి వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక అన్నింటికీ గత ప్రభుత్వాలే కారణం అని కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తున్నదని దుయ్యబట్టారు.పెద్దాపూర్ ఘటన మరవక ముందే గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వం అందించే మెనూలో నాసిరకం పప్పులు, పురుగులు పట్టిన బియ్యము, పాకురు పట్టిన వాటర్ ట్యాంకులు, స్నానాలు గదులు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడమే ఇందుకు కారణమని దీనివల్ల విద్యార్థులు అంటువ్యాధుల బారిన పడి అస్వస్థతకు గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు ఎలాంటి ఆహారం తింటున్నారో అలాంటి ఆహార పదార్థలను విద్యార్థులకు అందించి నవ భారత నిర్మాణానికి పునాదులు వేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని సత్యమ్ డిమాండ్ చేశారు..

## చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుపతి** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు.

చంద్రగిరి తహసిల్దారు కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారిని స్మరించుకున్నారు. ఆ తర్వాత జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రతి పనికి ఎమ్మెల్యే అనుమతి, సిఫార్సు లు అవసరం లేదు అని అధికారులు చట్టానికి, న్యాయానికి లోబడి ప్రతి సమస్యను పరిష్కరించాలి అని స్పష్టం చేశారు.రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలి అని పార్టీలకు అతీతంగా పాలన సాగాలని అన్నారు.రాచరికం పాలన పోవాలి ప్రజా పాలన కొనసాగాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు చంద్రగిరి నియోజకవర్గ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..



**తిరుపతి** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం వెలకట్టలేనిదని తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ పేర్కొన్నారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఆ తరువాత తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. తిరుచానూరు గ్రామ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే మనం స్వేచ్ఛ వాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు ప్రతి ఒక్క దేశ పౌరుడు బాధ్యతతో కలిగి ఉండాలని అన్నారు ఈ అవకాశం కల్పించిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ



**పత్తికొండ** గ్రీన్‌స్టార్ స్పిక్ ఓ గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పత్తికొండ మండలం జె అగ్రహారంలో ఎంపీయుపి పాఠశాల లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించి అనంతరం స్పిక్ ఓగ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు (స్పిక్ ఎగ్జిక్యూటివ్), పి. శివకృష్ణ జయండీ డీలర్ మహబూబ్ బాషా, పత్తికొండ మునిస్వామి, హెడ్ మాస్టర్ వెంకటేష్ , రవి , వార్డు మెంబర్ ముని స్వామి, విద్యా కమిటీ అధ్యక్షుడు చిన్న ముని స్వామి, గ్రామ పెద్ద ముని స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిపిసిసి కోఆర్డినేటర్‌గా సల్మాన్ ఖాన్ నియమకం



**జగిత్యాల**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కో ఆర్డినేటర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సల్మాన్ ఖాన్ నియామకమయ్యారు.. ఈ మేరకు టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సల్మాన్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన భాధ్యతలను విజయవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సల్మాన్ ఖాన్ అన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు సల్మాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపు పొందు వరకూ అలుపు లేదు మనకు

భారతదేశంగా మార్చేందుకు సూచనలు చేయాలని ప్రజలను కోరారు మోదీ. ఇప్పటికే వచ్చిన సూచనలు మన పౌరుల కలలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కొంతమంది భారతదేశాన్ని నైపుణ్యాల రాజధానిగా మార్చాలని సూచించారని పేర్కొన్నారు. మరికొందరు భారతదేశం తయారీ కేంద్రాలు కావాలని అన్నారు. దేశం స్వావలంబన సాధించాలని, గ్రీన్‌ఫీల్డ్ నగరాలు నిర్మించాలి, భారతదేశం సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలి ఇలా చాలా సూచనలు ప్రజలు చేశారు. వీటి కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు.దేశ ప్రజలు చాలా ఆకాంక్షలతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రంగంలో పనిని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. మార్పు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై పని చేద్దామన్నారు. పౌరుల మౌలిక వసతులు పటిష్టం చేయాలని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో రోడ్లు, రైల్వేలు, హైవేలు, పాఠశాలలు,కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, రెండు లక్షల పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్, నాలుగు కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.దేశ ప్రజల కోసం అవసరం లేని 1500కు పైగా చట్టాలు రద్దు చేశామని గుర్తు చేశారు. చిన్న చిన్న తప్పులకే జైల్లో పెట్టే చట్టాలు రద్దు అయ్యాయని వివరించారు. క్రిమినల్ లా మార్చామన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ మిషన్ దిశగా అడుగులు వేయడానికి సహాయం చేయమని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగమే మనతో ముడిపడి ఉన్న భవిష్యత్తు అని మోదీ అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో చాలా మెరుగుపడ్డామన్నారు. వందలాది స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఈ అంతరిక్ష రంగం ముఖ్యమైందిగా అభివర్ణించారు. నేడు ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. మన విధానం, ఉద్దేశాలు సరైనవి అయితే కచ్చితంగా మంచి ఫలితాలు లభిస్తాయని అన్నాకుయ తమపై నమ్మకంతో బాధ్యతల అప్పగించినప్పుడు భారీ సంస్కరణలు చేపట్టాం. మేము కేవలం చప్పట్లు కొట్టడం కోసం కాకుండా మార్పు కోసం సంస్కరణలు ఎంచుకున్నాం. బలవంతంగా సంస్కరణలు అణలు చేయడం లేదు, కానీ బలోపేతం చేయడానికి అమలు చేస్తున్నాం. రాజకీయాల కోసం సంస్కరించడంలేదు. భారతదేశం గొప్పగా మారాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నాం.

## బీఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆగం చేసింది

గ్యాస్ సిలిండర్‌ను రూ .500 కు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరామ్మ హౌసింగ్ స్కీమ్, రైతు రుణ మాఫీ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పంట భీమా పథకాన్ని అమలు చేయడానికి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతుల తరపున ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుందని పేర్కొన్నారు.

## రుణమాఫీ చేసేశాం, హరీష్ రాజీనామా చెయ్యి

లెక్కలు వేసి అంకెలు కూడగుట్టి మరీ రుణమాఫీ చేసామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసేందుకు అన్ని వేళలా కృషి చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2026కల్లా సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. అందుకు అవసరమైన నిధులను వరదల్లా పారించైనా గోదావరి నీళ్లతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మరోవైపు కేసీఆర్, కేటీఆర్ మీద కూడా రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని సీఎం మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ తమ అబద్దాలతో ఇప్పటికీ తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే అసెంబ్లీలో 39 సీట్లు ఇస్తే లోక్ సభలో గుండు సున్నాతో ప్రజలు బుద్ధి చెప్పినా బుద్ధి రాలేదని తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ బతుకు బస్టాండ్ అయ్యిందని బంజారాహిల్స్ బస్టాండ్‌లో అడుక్కుతినే పరిస్థితి వస్తుందంటూ ఆరోపణలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత కూడా కేటీఆర్‌కు బుద్ధి వస్తలేదని రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను ప్రారంభం

అందించేందుకు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాలు స్థానంలో సీతారామకు గత కెసిఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.పరిపాలన అనుమతిని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు రూ.7,919 కోట్ల రూపాయలకు ఖర్చు చేయగా, సుమారు మరో రూ.10 వేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పనులు చేసేందుకే ముందుకు సాగుతోంది. దీనివల్ల లక్షలాది ఎకరాలు సాగులోకి రావడం వలన రైతులకు మేలు జరుగుతుందన్నది ప్రభుత్వ అంచనా. ఈ జిల్లాలోని మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగుతున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి ప్రభుత్వాన్ని ముందుకు వెళ్లేలా ఒప్పించారు.

## ఇంత దిక్కుమాలిన సీఎం ఎవరూ లేరు

అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిండు.ఆగస్టు 15తేదీ వరకు 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టిండు. అంటే 9వేల కోట్లు కోత పెట్టిండు. అయినా ఎవరూ నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిండు. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా నగ్నంగా తన నిజస్వరూపాన్ని ఈ రోజు బట్టబయలు చేసుకున్నడు. మేము మొదటి దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ 35లక్షల మంది రైతులకు చేస్తేనే దాదాపు 17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా, 17,869 కోట్లు మాత్రమే అవుతాయా? ఈ ఒక్కవిషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోతున్నది. మీరు దగా చేశారనన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి? ఏటిలో దుంకి ఎవరు చావాలి? నోటికి వచ్చినట్లు దిగజారుడు భాషలో బిఆర్ఎస్ ను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలైపోవు. రేవంత్ రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డావు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి నువ్వు చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాని నీకు ఆ సంస్కారం లేదు. నీలో ఉన్నది వికారమే తప్ప, సంస్కారం కాదు. ముఖ్యమంత్రి స్థాయిలో నువ్వు మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో, నువ్వు చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని నేను ఆందోళనకు గురవుతున్నాను. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు గాను, దైవ ద్రోహానికి గాను తెలంగాణ మీద ఆగ్రహించవద్దని ముక్కోటి దేవుళ్లకు మొక్కుతున్నా.ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పిండో ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో నేనే స్వయంగా పోతా. రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తాను" అని హరీశ్ రావు అన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శ్రీశైలం** దేవస్థానంలో గురువారం రోజు 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించబడ్డాయి.కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమములో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం స్పెసల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారి జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. ఆనంతరం కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల. త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. ఇంకా వారు తమ ప్రసంగంలో గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజెప్పారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేణాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు.ఈ ప్రసంగంలో వారు దేవస్థానంలోని ఆయా విభాగాలు సాధించిన ప్రగతిని కూడా వివరించారు. కాగా కార్యక్రమములో భాగంగా పతావిష్కరణ తరువాత శ్రీ సాయిలిక్షితశ్రీ విక్షితా శ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారు దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

# నిజాంపేట్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ లో శ్రీశ్రీశ్రీ నాగ ఎల్లమ్మ దేవత ఆలయ కమిటీ చైర్మన్ మేకల నాగేష్ గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఎగరవేశారు ఎంతోమంది మహానుభావులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న పోరాటాల ఫలితమే ఈరోజు మనం స్వతంత్ర దినోత్సవాలు జరుపుకుంటున్నా మని, వారి త్యాగాలను త్యాగ ఫలితాలను మన దేశ ప్రజలు ఏ ఒక్కరు మరువద్దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ పదవ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్,మాజీ సర్పంచ్ నగేష్ చారి,బైండ్ల నగేష్,జగన్,గిరి, దుర్గయ్య,విష్ణు,శ్రీనివాస్, అసి యాదయ్య , ఆసి దుర్గయ్య, ప్రేమ్ కుమార్,శ్రీను,హరి బాబూ,బాలకృష్ణ, బి.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలో జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలాపన చేసిన టిడబ్ల్యూజెఎప్ యూనియన్ సభ్యులు




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విలేఖరుల బృందం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, యూనియన్ సలహాదారుడు డప్పు రామస్వామి లు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో ప్రభుత్వానికి అధికారులకు వారధిగా పని చేసే జర్నలిస్టులకు నిజమైన స్వతంత్రం అందలేదని పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్ గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ, దేశానికి వారు చేసిన సేవలను, పోరాటాలు మరువులేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బాలరాజ్, వెంకట్, నామా మోహన్, సాయిరాజ్, కుమార్ గౌడ్, సౌభాగ్యవతి, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో ఘనంగా జెండా పండుగ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** సూరారం నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో ఘనంగా జెండా పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఎం వై రాజేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్,కాలనీ పెద్దలు పాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఎం.అరుణ విద్యార్థులను అభినందించారు

# తెలంగాణ ముదిరాజ్ సంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా.. "దొంతుల రమేష్ ముదిరాజ్"





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.జగన్మోహన్ ముదిరాజ్ సమక్షంలో మేడ్చల్ జిల్ల తెలంగాణ ముదిరాజ్ సంగం అధ్యక్షుడుగా దొంతుల రమేష్ ముదిరాజ్ ను నియమించడం జరిగింది. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని గురువారం నాడు తెలంగాణ ముదిరాజు సంగం రాష్ట్ర అధ్యక్షుడు కే.జగన్ మోహనరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొంతుల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంగం అధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఈ బాధ్యతను ముదిరాజుల ఎదుగుదలకై నిస్వార్థంగా పనిచేస్తానని అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్మోహనరావు ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో ముదిరాజ్ సంగం నాయకులు పొతరం యదగిరి ముదిరాజ్, కంచిగారు దుర్గయ్య, వాసుదేవరావు, జీతయ్య, ఎన్. యాదయ్య, కుర్మా యాదయ్య,నర్రా శీరాములు, పండుగ వెంకటేష్ ముదిరాజ్ ఉప్పరి రాములు, ఉప్పరీ మల్లేష్, కృష్ణ, బాలకృష్ణ, బాగయ్య, అంజయ్య, పాండు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి గ్రామ నాయకులు తిరంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామ బస్టాప్ నందు, ఇందిరమ్మ కాలనీ లో కౌన్సిలర్,నాయకులు కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు తన వంతుగా నగదు ప్రోత్సాహం అందచేశారు. అనతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కూడా స్వాతంత్ర్య సాధనకోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని తెలియజేసారు. అలాగే ఈ సంవత్సరం చదివే 10వ తరగతి విద్యార్థులు 10/10 గ్రేడ్ మార్కులు సాధించిన వారందరికీ కూడా తన వంతు అధిక నగదు ప్రోత్సాహం ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు ఎస్.వి.సురేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మురళీయాదవ్, రాజు గౌడ్, జంగా రెడ్డి, కృష్ణా రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, కామేశ్వరరావు, భూషణ్, బాబు, శ్యామ్, గోపాల్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ డివిజన్లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఘనంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు**

**- న్యూ పోరాట్ పల్లిలో ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు లింగమూర్తి ఆధ్వర్యంలో 1500 స్వీట్ బాక్స్ పంపిణీ**



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం కార్పొరేషన్ స్థానిక మూడవ డివిజన్ న్యూ పోరాటం పల్లిలో ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు లింగమూర్తి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాష్ట్రకు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాలనీ లో గడప గడపకు తిరుగుతూ మహిళలకు 1500 స్వీట్ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు లింగమూర్తి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో రానున్న రోజుల్లో మూడవ డివిజన్ న్యూ పోరాట్ పల్లి గ్రామాన్ని తన శక్తి మేరకు అభివృద్ధికి తోడ్పడుతానని డివిజన్లోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి, బీసీ సెల్ ఎన్టీపీసీ టౌన్ అధ్యక్షులు కంది ఆంజనేయులు ముచ్చకుర్తి రమేష్ మనీ మామిడాల రాజేశం కోట శ్రీకాంత్ తిరుపతి యాదవ్ ఈదునూరి రవి, కుసుమ వెంకటేష్ బాబా, జూల అవినాష్ కోవాలా అనిల్ భరత్ గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు

**- ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పండ్లు బిస్కెట్లు పంపిణీ**



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి మేడిపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాష్ట్ర కు జన్మదిన వేడుకలను గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య ఆధ్వర్యంలో పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డెస్క్ బెంచీలను అందించిన సత్యసాయి సేవా సమితి



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో, నాగంపేట గ్రామంలోని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పిల్లలు కూర్చొని రాసుకోవడానికి, 12 డెస్క్ బెంచీలను అందజేయడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, పిల్లలందరికీ స్వామి వారి అనుగ్రహ ప్రసాదం కింద నోట్ బుక్స్, పెన్స్, ఫ్రూట్స్, బిస్కెట్స్, చాక్లెట్స్ అందించడం జరిగింది.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో.. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాల్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కత్తెరమళ్ళ రమేష్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కంది చంద్రయ్య తంగళ్ళపల్లి మదనయ్య వేయి గాండ్ల సదానందం, కంది ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, విద్యోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి హాజరు కావడం జరిగింది. కరస్పాండెంట్ యేబూషి రామస్వామి జాతీయ పథక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన విధానం, సమర యోధుల బాటలో కుల, మత తేడాలు లేకుండా అందరు ఆత్మీయులుగా కలిసి ఉండాలి. నవసమాజాన్ని తీర్చిదిద్దాలి. అది మీ బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అమరవీరులు, రైతులు, గాంధీ, నెహ్రులా వేశాదారణలతో విద్యార్థులు వచ్చి అలరించారు. విద్యార్థులతో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్ శ్రీమతి జ్యోతి, డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి నలుగురు డాక్టర్ల నియామకం

**- ప్రణవ్ కోరిక మేరకు నలుగురు డాక్టర్లను నియమంచిన జిల్లా కలెక్టర్**

**- ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రణవ్**

**- హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రుల అభివృద్ధి కొరకు, 15 లక్షలు మంజూరు చేయించిన ప్రణవ్**

**- రానున్న రోజుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల నియామకాలను పూర్తి చేసేలా కృషి చేస్తా**



**హుజురాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో, వైద్యులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్, త్వరితగతిన వైద్యులను నియమించాలని, జిల్లా కలెక్టర్ ను కోరగా, స్పందించిన కలెక్టర్, ఏరియా హాస్పిటల్ కు నలుగురు వైద్యులు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడించారు. హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రులకు 15 లక్షల రూపాయలను వాటి అభివృద్ధి కొరకు కేటాయించేలా కృషి చేశారు. ఆసుపత్రులకు నిత్యం అనేకమంది రోగులు వస్తుంటారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, రాబోయే కాలంలో హుజురాబాద్ లో ఉన్న అన్ని ఆసుపత్రులకు సిబ్బంది నియమించేలా, వాటిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా మరింత కృషి చేస్తానని తెలిపారు.

# 38వ డివిజన్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గోదావరిఖని 38వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మహిళ అధ్యక్షురాలు పోరండ్ల శారద ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం రోజు కాలనీ లోని మహిళలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలకాలం వర్ధిల్లాలని రానున్న కాలంలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### రజక సేవ సంఘం ఆధ్వర్యంలో
# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి పట్టణ రజక సేవా సంఘం అధ్యక్షులు పూసల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎన్టిపిసి పట్టణ రజక సేవా సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పూసల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా అని అర్పించారు అనంతరం జాతీయ పథకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ రజక కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో
# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో బిజెపి రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**




**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేఖరి:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో బిజెపి రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల చేసిన త్యాగాలు మరియు పోరాటాల యొక్క భావోద్వేకపూరిత జ్ఞాపకం అన్నారు. స్వతంత్రానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనదని మరియు కఠినమైనదని ఒక స్వాతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర సమరయోధులు పట్టుదలతో ఒక తాటి మీదికి వచ్చి మహాత్మా గాంధీ యొక్క హింసరహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తితో తోడ్పడ్డారని తెలిపారు.

స్వతంత్ర దినోత్సవము అంటే కేవలం గతాన్ని స్మరించుకోవడం మాత్రమే కాదని భవిష్యత్తును నిర్మించుకోవడం అని తెలిపారు మన స్వేచ్ఛ లో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్ఛను మన తరువాత తరాలకు అందించి సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేకపూరిత రోజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, తోట కుమార్, తిరుపతి సత్యనారాయణ,తగురం నాగరాజు, సప్ప నాగరాజు, పల్లికొండ నర్సింగ్, జుల్ల విజయ్, సిలివేరి ఆంజనేయులు,బండి అనిల్, గొర్రె రాజు, మాటేటి సుధాకర్, కంపెల్లి సంపత్, (మరియు)భూత్ అధ్యక్షులు, జనగామ శ్రీనివాస్, పల్లికొండ శ్రీనివాస్, లింగరాజు, ఈదునూరి శ్రీకాంత్, కుమ్మరి నరేష్, కార్యకర్తలు, ఇదునూరి శ్రీకాంత్, ఓర్చు రమేష్ ,మందపల్లి ప్రశాంత్, మిట్టపల్లి రవికుమార్, మందపల్లి శ్రీకాంత్, పల్లికొండ పరుశురాం, ఎర్రెల్లి రాజేంద్రప్రసాద్, కీసరి సాయి,గుమ్మల కిషోర్, కుందారపు నరేష్, వినయ్, వ్యాపారస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
# జన్మదిన వేడుకలు

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి వాడ మల్లేష్, పెగడపల్లి రమేష్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అల్పాహారం వితరణ**



**(గోదావరిఖని) ఆగస్టు 15 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం రోజు మేడిపల్లి సెంటర్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలివాడ మల్లేష్, పెగడపల్లి రమేష్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పాల్గొని అల్పాహారం వితరణ కార్యక్రమాల్ని ప్రారంభించి వారి చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం అభివృద్ధి ప్రదాత ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మొత్తం సింగ్ రాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చకుర్తి రమేష్, మనీ, సురేష్ సాయి శ్రీకాంత్ చౌహాన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌర సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

**- ఉత్తమ పౌర పురస్కారాలు అందుకున్న ధర్మపురి ఉద్యోగులు**







**ధర్మపురి, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం విలేఖరి):** ఉత్తమ పౌర సేవలతోనే ఉద్యోగులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని మరోమారు నిరూపించారు ధర్మపురి ఉద్యోగులు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో నిర్వహించిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ధర్మపురి తాహసిల్దార్ కృష్ణ చైతన్య, ఐసిడిఎస్ ధర్మపురి సిడిపిఓ వాణిశ్రీ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మాధవి లత లు ఉత్తమ పౌర సేవా పురస్కారానికి ఎంపికవగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ల చేతుల మీదుగా ఉత్తమ పౌర సేవ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పౌర సేవా పురస్కారాన్ని అందుకున్న ఉద్యోగులను సహోద్యోగులు కార్యాలయ సిబ్బంది పట్టణ ప్రజలు అభినందించారు.

# ధర్మపురిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- అన్ని కార్యాలయాల్లో ఎగిరిన మువ్వెన్నల జెండా - అలరించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, విన్యాసాలు**









**ధర్మపురి, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం విలేకరి):** ధర్మపురి మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో మువ్వెన్నేల జెండా ఎగిరింది. స్థానిక నంది చౌరస్తా వద్ద అన్ని పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గురువారం ధర్మపురి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ, పోలీస్ స్టేషన్లో సీఐ రాం నరసింహా రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడిఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రాం చందర్, ఎంఈఓ కార్యాలయం లో ఎంఐఎస్ వనిత ,ఆప్కారి స్టేషన్లో సిఐ మహేందర్ సింగ్ ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ రామచందర్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్, ఐకెపి కార్యాలయం లో మౌనిక, పిఎసిఎస్ కార్యాలయం లో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయం లో సెక్రెటరీ ఎం.భూమన్న, ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ డా.రాజు, విద్యుత్ శాఖ కార్యాల యంలో ఏడిఈ సిందూర్ శర్మ, ధర్మపురి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మధు మహాదేవ్ శర్మ,నంది చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి. రాజేష్, గాంధీ చౌక్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవణ్,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆకుల. రాజేష్, ఆయా గ్రామాల్లో గ్రామశాఖ కార్య దర్శిలు ,పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండానుఎగురవేశారు.స్థానిక నంది చౌరస్థా వద్ద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు రకాల వేష ధారణలో ఆకట్టుకొగా పలు సాంస్కృతిక, సినీ గీతాల కు నృత్యాలు చేస్తూ అలరించారు .ఈ కార్యక్ర మంలో



అన్ని కార్యాలయాల అధికారు లు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఆయా కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## అంకిత భావంతో..
# పనిచేసే ప్రతి ఉద్యోగికి "గుర్తింపు"

**ధర్మపురి, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం విలేఖరి):** అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి 108 అంబులెన్స్ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ పౌర సేవా పురస్కారాన్ని గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లా లో నిర్వహించిన 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో 108 ఉద్యోగులు బత్తిని సంపత్, అనిల్ కుమార్ లకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పౌర సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిట్లో చేరేలా పనిచేయాలని సూచించారు.





## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో
# జెండా ఎగురవేసిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 15(తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంవద్ద, ఆలేరు కాంగ్రెస్ పార్టీ వద్ద వేరు వేరు గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. కార్యక్రమంలో భాగంగా ఆనాడు ఎందరో మహానుభావులు త్యాగమూర్తులు పోరాటం చేయటం వల్లనే మనకు స్వాతంత్ర్యం లభించిందని వారి ఎల్లపుడు స్మరించుకోవడం మరువకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరుపట్టణ అధ్యక్షులు ఎం ఏ. ఎజాస్, టీ పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గిడి యాదగిరి, పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వర రాజు, ముదిగొండ శ్రీకాంత్, ఎమ్మెస్ విజయ కుమార్, వల్లెపు ఉప్పలయ్య ,సుధాకర్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జమ్మికుంట పట్టణ సీఐ



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు, జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్, పాటశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సమాజం పై వాటి ప్రభావం మరియు వాటి నిర్మూలన అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి, విద్యార్థిని విద్యార్థులకు 15 ఆగస్ట్ సందర్భముగా, పట్టణ ఇన్స్పెక్టర్ వరగంటి రవి, ఎస్సై టీ వివేక్, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసినారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఇల్లందకుంట ఎస్సై





**ఇల్లందకుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండలంలోని, ఇల్లందకుంట, సిరిసేడు మరియు మల్యాల జడ్పీహెచ్ఎస్, పాటశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సమాజం పై వాటి ప్రభావం మరియు వాటి నిర్మూలన అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి, విద్యార్థిని విద్యార్థులకు 15 ఆగస్ట్ సందర్భముగా, ఇల్లందకుంట ఎస్సై ఎస్. రాజకుమార్ బహుమతులు ప్రధానం చేసినారు.

## జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట పట్టణంలోని, ప్రెస్ క్లబ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) లో, గురువారం రోజున, 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ పాల్గొనగా, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు యోహన్, జర్నలిస్టుల సమక్షంలో జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. జై జవాన్...జై కిసాన్... వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవమని కొనియాడారు. దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు యోహాన్, కార్యదర్శి రాధాకృష్ణ, ఖాజాఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, దయ్యాల సుధాకర్, అంబాల శ్రీరామ్, రచ్చ రవికృష్ణ, కొక్కుల శ్రీ రాములు, పెద్ది సంతోష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీట్ లో స్టేట్ 9వ ర్యాంక్ సాధించిన వెంకట సూర్య తేజ ను అభినందించిన పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో, జమ్మికుంట పట్టణానికి చెందిన గూడూరి వెంకట సూర్య తేజ, స్టేట్ 9వ ర్యాంకు సాధించగా, గురువారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ వరగంటి రవి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, తండ్రి నాగేందర్ పట్టణంలో వెంకట సూర్య ఎలక్ట్రానిక్ షాపును నడుపుకుంటూ, పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, చదివించడం ఎంతో అభినందనీయమన్నారు. వెంకట సూర్య తేజ నీట్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 418 ర్యాంక్, ఓబీసీ కేటగిరిలో జాతీయ స్థాయిలో 117 వ ర్యాంకు సాధించడం, 720 మార్కులకు 706 మార్కులు సాధించడం అనేది ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన తెలిపారు. ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని, ప్రణాళిక బద్ధంగా చదివి, తమ లక్ష్యాన్ని చేరుకోవాలని, విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సై వివేక్, ఏబూసి శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# "స్టార్ మల్టీ స్పెషల్ హాస్పిటల్" లో.. ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేకరి):** జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు స్టార్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించు కుని హాస్పిటల్ పతాకాన్ని ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యం డాక్టర్లు మాట్లాడుతూ మనము ఇంత స్వేచ్ఛ జీవితంలో ఉండడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను కూడా తునప్రాయంగా పెట్టి మనకు స్వాతంత్రం తీసుకువచ్చి మన మనగడకు దోహదం చేశారు. స్వతంత్ర సమరయోధులను వారందరికీ మనం నివాళులర్పించుకోవడం సంప్రదాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీకాంత్, దంత వైద్యురాలు డాక్టర్ దీక్షిత, హాస్పిటల్ నిర్వాహకులు శ్రీనివాస్ విజయ్ నారాయణ రమేష్ రవీందర్రావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**సిరిసిల్ల, ఆగస్టు15, (తెలంగాణ కిరణం విలేఖరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గురువారం రోజు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశ 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించి ప్రభుత్వ సందేశాన్ని అందించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి అతిథులుగా పాల్గొన గాప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ రంగాల ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## 27వ వార్డు లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, 27వ వార్డు కృష్ణ కాలనీ లో, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా, వార్డు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా, మరియు ధర్మంగా న్యాయంగా జీవించేలా, నిరంతరం ప్రజలకు దేశం పై స్ఫూర్తిని కలిగించే విధంగా, వారిని ఉత్సాహ పరిచే విధంగా ఉండాలని, కాలనీ చౌరస్తాలో 27వ వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్ చేతుల మీదుగా, భారత జాతీయ చిహ్నం ను ఎర్పాటు చేసి, ప్రారంభించడం మరియు జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాలనీ పెద్దలు, మహిళలు, యువతి యువకులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు





**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, శివాలయంలో, అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా, కేక్ కట్ చేయించారు. తదనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మర్రి తిరుపతి, గుండా కావ్య, వేణుగోపాల్, కె ఆర్ వి నరసయ్య, సహాయ సహకారాలతో, నిరుపేదలకు అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, జమ్మికుంట పుర ప్రముఖులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాలకు వాసవి వనిత క్లబ్ వారి వితరణ





**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించినప్పుడు, వారు చక్కని విద్యను అభ్యసించి, భావి భారత పౌరులుగా ఎదుగుతారని, జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాల కొరకు, జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ద్వారా, శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నామని, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ జనరల్ సెక్రటరీ తెలియజేసినారు. వాసవి వనిత క్లబ్ జనరల్ సెక్రెటరీ ఏంసాని భాగ్యలక్ష్మి, రాజ భాస్కర్, పూర్వ అధ్యక్షులు గౌరీశెట్టి అపర్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, జమ్మికుంట మండలం, కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, వాసవి వనిత క్లబ్ తరఫున ఒక కరెంట్ మోటారును అందించడం జరిగినది. గతంలో ఓసారి పాఠశాలలను సందర్శించినప్పుడు, విద్యార్థులు తాగునీటికి మరియు పరిశుభ్రత కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కళ్లారా చూసినటువంటి వనిత క్లబ్ సభ్యులు, ఒక మోటరును పాఠశాలకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ మేరకు, గురువారం రోజున, జమ్మికుంట వాసవి వనిత క్లబ్ వారు ఈ పాఠశాల విద్యార్థుల కొరకు ఒక కరెంటు మోటరును వితరణగా ఇవ్వడం జరిగినది. విద్యార్థుల యొక్క అవస్థలను చూసినటువంటి జమ్మికుంట వనిత వాసవి క్లబ్ సభ్యులు, ఈ పాఠశాలకు మోటర్ ను ఇచ్చి ఆదుకున్నందుకుగాను, వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా అంజుమ్ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో మీ క్లబ్ తరఫున మా పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరినారు. గురువారం రోజున, పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో, విద్యార్థిని విద్యార్థులు, సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పుర ప్రముఖులు విద్యార్థులకు చక్కటి సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో, వాసవి వంట క్లబ్ సభ్యులు మరియు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్, ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, ఐలయ్య స్వామి, అవినాష్, స్రవంతి, రేణుక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట సబ్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** స్వాతంత్ర వేడుకలు, జమ్మికుంట టౌన్ ఆఫీస్, ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్ మరియు మాచనపల్లి సబ్ స్టేషన్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. టౌన్ ఆఫీస్ లో ఏ ఈ సురేశ్వర చారి జెండా ఎగరవేశారు. ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్ లో ఫోర్ మెన్ మారపల్లి సంజీవరావు జెండా ఎగరవేశారు. మాచినపల్లి సబ్ స్టేషన్ లో దబ్బేట సంపత్ జెండా ఎగరవేశారు. ఈ యొక్క కార్యక్రమంలో, లైన్మెన్లు కొడపాక ఐలేష్, లింగాల కనకయ్య, సుదర్శన్ 327 యూనియన్ నాయకులు విజ్జిగిరి అంజయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు దొడ్డే భాస్కర్, గుత్తి సంపత్, కోడం రాధాకృష్ణ, మిడుదుల శ్రీనివాస్, జూనియర్ లైన్మెన్లు పాక వెంకటేష్, పవన్, రవీందర్, ఆన్ మ్యాన్ పుల్లూరి శ్రావణ్, రాజేష్, ఆర్టిజన్ బత్తుల రాజు, రవీందర్ మరియు ఈ ఆర్ ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు





**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ జన్మదిన సందర్భంగా, జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బ్రాహ్మణులు, ముస్లిం పెద్దలు, క్రిస్టియన్స్ ఫాదర్స్, వొడితల ప్రణవ్ ని ఆశీర్వదించడం జరిగింది. వొడితల ప్రణవ్ బాబు కి గజమాలవేసి, శాలువాలతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించడం జరిగింది. జమ్మికుంట మండలంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు చాలామంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అలాగే జమ్మికుంట అయ్యప్ప స్వామి టెంపుల్ లో పూజలు నిర్వహించి, అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే జమ్మికుంట శివాలయంలో జన్మదిన సందర్భంగా, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, దేశిని స్వప్న కోటి వైస్ చైర్ పర్సన్ జమ్మికుంట, సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు, పొనగంటి మల్లన్న మాజీ సర్పంచ్, కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి, కౌన్సిలర్లు వీరన్న, బిక్షపతి, స్వరూప, శ్రీహరి, దేశిని రాధా సదానందం, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొనగంటి రామ్మూర్తి, కుదాడి రాజన్న, దిడ్డి రాము, రావికంటి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడపు సారంగపాణి, ములుగురి సదయ్య, పుల్లూరి సదానందం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేణుక శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, సత్తిరెడ్డి, శ్రీనివాస్, పరుశురాం, పాతకాల అనిల్, దొడ్డ శ్రీకాంత్, నవీన్ అజయ్, సలీం, ముద్దమల్ల రవి, అయోధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ కిరణం విలేఖరి) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జమ్మికుంట లో వైద్యులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజూరాబాద్, జమ్మికుంట అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వాతంత్రం సిద్ధించింది అని తెలిపారు. వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా స్వాతంత్రం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆలేరులో ఆర్య వైశ్య సంఘం జెండావిష్కరణ



యాదాద్రి భువనగిరి, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలేరు ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిని మరువ కూడదని వారిని ఎల్లప్పుడు స్మరించుకోవాలని సంఘం నాయకులు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ఆలేరు పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం, సంఘ సభ్యులు చోల్లేటి ప్రకాష్, గంప కృష్ణ మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి, సముద్రాల సత్యం, నాగ బండి జగదీష్, గార్ల పాటి శ్రీనివాస్, సముద్రాల శ్రీధర్, మంచన మల్లేశం, మురారి శెట్టి వెంకటేష్, మురారి శెట్టి అశోక్, ఐత నాగరాజు పసుపునురి రవి సిహెచ్ నాగయ్య సముద్రాల శ్రీధర్, ఎర్రం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బొంకూర్ గ్రామంలో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం):** ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ సెక్రెటరీ చేతుల మీదగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి పూలమాల శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీలత భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు మనం స్వేచ్ఛ అనుభవిస్తున్నాం అంటే బ్రిటిష్ పరిపాలన నుండి భారతీయుల ను విడిపించటం వెనుక ఎందరో మహానుభావుల త్యాగఫలం ఉంది వారందరిని స్మరించుకోవటమే కాదు వారు నడిచిన మార్గంలో మనం నడవాలని సూచించారు. బోయపల్లి భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షించారు. కన్యధార శాంతి మాట్లాడుతూ.. ముందుగా 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు బొంకూర్ గ్రామంలో అందరు కులమత బేధం లేకుండా సంతోషంగా ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ గారు మన గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరుతూ, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీలత భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజియాబేగం, కన్యాధార శాంతి, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోయపల్లి భరత్ కుమార్ రెడ్డి, శ్రీను, రుక్మత్ భాష, పాలకృష్ణ, అఖిల్, దస్తగిరి, శేఖర్, రాముడు, వాటర్ మద్దిలేటి, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, స్కూల్ టీచర్స్, స్కూల్ చైర్మన్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** జనగామ జిల్లా కేంద్రంలో ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు జనగామ జిల్లా అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికారు. జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమర్పించగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మూడు రంగుల తో కూడిన బెలూన్స్ ను గాలిలోకి వదిలేశారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాహనంలో జనగామ జిల్లా అధికారులకు అనాధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అభివాదం తెలిపారు. ఆ తర్వాత జనగామ జిల్లా అభివృద్ధికి సంబంధించిన సందేశాన్ని బీర్ల ఐలయ్య అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను బీర్ల ఐలయ్య వీక్షించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ఉత్తమ ఉద్యోగులకు, అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష వివిధ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ తెలంగాణ లోని అన్నీ వర్గాల అబివృదే లక్ష్యం గా వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగా మన జనగామ జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయుటతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సామాజిక, ఆర్థికాభివృద్ధితో పాటు మెరుగైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సమకూర్చడం, సమగ్ర మానవాభివృద్ధి కొలమానమన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వఅధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ అధికారిగా రమేష్ కుమార్



**జోగుళాంబ గద్వాల, (ఆగస్టు 15, (తెలంగాణ కిరణం):** ప్రభుత్వ ఉద్యోగ విధి నిర్వహణలో ఎంతో మంచి సేవలు అందించిన రోడ్డు రవాణ శాఖ సీనియర్ అసిస్టెంట్ రమేష్ కుమార్ కు ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేసింది. గద్వాల జిల్లాలో ఆగస్టు15 సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భములో రమేష్ ఎంపికయ్యారు. ఈ అవార్డును ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %ు% ప్రభుత్వ సలహాదారు ఎ. పి. జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ చేతుల మీదుగా ఈ అవార్డును రమేష్ కుమార్ అందుకున్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరన

### - ఆవిష్కరించిన అలంపూర్ శ్యాసనసభ్యులు విజయుడు



**జోగులమ్మ గద్వాల, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం):** అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్ అలంపూర్ చౌరస్తా లోని కిషోర్ అన్న కార్యాలయం లో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముందుగా మహనీయులను స్మరించుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి పూజ కార్యక్రమం నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్ లు అందజేశారు. ఎమ్మెల్యే విజయుడు కిషోర్ మాట్లాడుతూ.. మన భారతదేశం స్వాతంత్ర కోసం ఎందరో మహానుభావులు తమ కష్టనష్టాలకోర్చి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు కాబట్టే, నేటికీ భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర మహోన్నత అధ్యాయంగా అందరిచేత కొనియాడబడుతోంది అంతటి గొప్ప చరిత్ర ఉన్న దేశ స్వాతంత్ర్యం గురించి, స్వాతంత్ర్యమనే కల నిజమైన వేళ ఆగస్టు 15వ తేదీని తలచుకుంటే భారతీయు లందరికీ దేశభక్తి ఉప్పొంగుతుంది ప్రతి ఒక్కరి మనసులో ఉద్వేగం వచ్చేస్తుంది. ఈ పంద్రాగస్టు పండుగను హిందూ, ముస్లిం, క్రిస్టియన్, జైను, సిక్కులనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి నోట జైహింద్ అనే నినాదం మార్మోగుతుంది ఈ సందర్భంగా భారతీయుల తొలి పోరాటాన్ని ఓసారి గుర్తు చేసుకుందాం ఎందుకంటే ఆ ఉద్యమమే భారతీయుల్లో బానిసత్వం నుండి విముక్తి పొందేలా.. స్వాతంత్ర్య కాంక్షను ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన తొలి ఉద్యమం. అని కిషోర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కిషోర్ అన్న యువసైన్యం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న మానవపాడు ఎస్సై చంద్రకాంత్

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం):** కేంద్రంలో మనపాడు గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గాను మానవపాడు ఎస్సై చంద్రకాంత్ కు తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , విజయుడు, జిల్లా కలెక్టర్ సంతోష్ , జిల్లా ఎస్పీ టి శ్రీనివాస్ రావు, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఎస్సై కు ప్రశంసా పత్రం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నా సేవలు గుర్తించి ఇట్టి ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉంది అన్నారు , ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది మండల ప్రజలు ఎస్సై కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ కలెక్టరేట్ వద్ద "తండా వాసుల ధర్నా"



**గద్వాల, ఆగస్ట్ 15, (తెలంగాణ కిరణం):** స్మశానవాటిక స్థలంలో మృతదేహానికి దహన సంస్కార కార్యక్రమాలకు వెళ్లితే అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే బాధితుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఇర్కిచేడు తండా వాసులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వివరాలలోకి వెళ్లితే కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు తండాకు చెందిన కొరియా నాయక్ (60) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. తండా శివారులో గల స్మశాన వాటిక సమీపంలో గల ప్రభుత్వ భూమిలో మృతదేహాన్నికి దహన సంస్కరణలు చేయడానికి వెళ్లగా గోబ్రానాయక్ అనే రైతు అడ్డుకున్నాడు. కాగ స్మశానవాటికకు కెటాయించిన 3 ఎకరాల ప్రభుత్వ భూమిని గోబ్రా నాయక్ కబ్జా చేసుకోవడం జరిగిందని, గతంలో ఇక్కడే మృతదేహాలకు దహన సంస్కారాలు చేసే వాళ్లమని తండా వాసులు తెలిపారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఇరువర్గాలు ఒకరిపై నొక్కరు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో గోబ్రానాయక్ కు పోలీసులు సహకరిస్తూ బాధితుల పట్ల కేటిదొడ్డి ఎస్ఐ దురుసుగా ప్రవర్తించి, దూషించడాని ఆరోపిస్తూ గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు మృతుని కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించినట్లు బాధితులు పేర్కొన్నారు. స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాకోరుల నుండి రక్షించి, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దురుసుగా ప్రవర్తించిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలంటూ గద్వాల సీఐ బీంకుమార్ కు వినతిపత్రం సమర్పించారు. గురువారం సాయంత్రం దహనసంస్కారాలు నిర్వహించారు. దీనిపై కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాస్ రావును వివరణ కోరగా స్మశాన వాటికకు కెటాయించిమ ప్రభుత్వం స్థలం కబ్జాకు గురైందని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకవచ్చారని, రెవెన్యూ అధికారుల సహకారంతో సమస్య పరిష్కరించుకోమని బాధితులకు తెలియజేసినట్లు, న్యాయం కోసం వచ్చిన బాధితుల పట్ల దురుషుగా ప్రవర్తించలేదని వెల్లడించారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్( సర్వీసెస్) డి కృష్ణ ప్రసాద్



**వేములవాడ, ఆగస్టు 15, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం రోజున కుటుంబ సమేతంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్( సర్వీసెస్) డి కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి కొడే మొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు, ప్రోటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట పర్యవేక్షకులు రాజన్ బాబు, తిరుపతిరావు లు ఉన్నారు

## వైకాపా కేంద్ర కార్యాలయంలో
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తాడేపల్లి :** వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి ప్రతిపక్ష నేత లేళ్ల అప్పిరెడ్డి, ఎంపీ వై వి సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజని, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# అంబేద్కర్ భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కమాన్ పూర్

**- రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని లోని అంబేద్కర్ భవన్లో**



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో , గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, స్థలం లో,ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నా తరి రాయ మల్లు తోపాటు, ట్రస్ట్ లీగల్ అడ్వైజర్ గొర్రె రమేష్, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బొంకూరి మధు, ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, మంథని మండల కన్వీనర్ కాసిపేట పోచం తోపాటు పలువురు పాల్గొన్నారు,

# బద్వేల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా**



**బద్వేలు** 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధా ప్రభుత్వ ఆసుపత్రి నందు,బద్వేల్ మున్సిపాలిటీ శ్రీ నాగభూషణం కళాశాల నందు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చింది అని తెలిపారు. ఈ రోజు మన దేశం ప్రపంచం లోని ఒక బలమైన 5 వ ఆర్థిక దేశంగా అవతరించి అబ్దివృద్ధి వైపుగా దూసుకెళ్తోంది. ఈ రోజు మన దేశం అన్ని రంగాలలో ఇతర దేశాలకు ఆదర్శంగా ఉంది అని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకుని దేశ అభివృద్ధి కి పాటుపడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ సాయి ,గోపాల్ స్వామి, అందరూ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కెవిఆర్కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు

**పరవాడ** పరవాడ మండలం తానాం గ్రామ పంచాయతీ సర్పంచ్ కన్నూరి దేవి వెంకటరమణ జన్మదిన వేడుకలు గురువారం తానాం గ్రామంలో గల ఆయన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగాయి.దీంట్లో భాగంగా పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు పుష్ప గుచ్ఛము అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచారు . అనంతరం చిత్రపటం మరియు దుస్సాలవాతో కె. వి. ఆర్ ను ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కన్నూరి వెంకటరమణ అందరివాడుగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లాలం కృష్ణారావు, కార్యదర్శి పి. ఎస్.నాయుడు, గౌరవ అధ్యక్షులు పరవాడ జగదీశ్వరరావు, కసిరెడ్డి రాజు, పి.అక్కు నాయుడు, బి.శరన్ కుమార్, ద్వారపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# సిద్దిపేట జిల్లా కార్యాలయాల సముదాయంలోజాతీయ పతాకావిష్కరణ

**సిద్దిపేట** జిల్లా కార్యాలయాల సముదాయంలోజిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు..అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు బ్రిటిషర్ల నుండి స్వాతంత్రాన్ని పొందడానికి ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని ఆత్యాగదనులందరినీ గుర్తు చేసుకుంటు వారి మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరు కృషిచేయాలని అన్నారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రుధీర నివాళి అర్పించిన చిత్ర కళాకారుడు

**నంద్యాల** నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు చింతల పల్లి కోటేష్ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తన రక్తంతో ఏ3 డ్రాయింగ్ షీట్ పై 240 మంది సమరయోధుల పోర్ట్రాయిట్ చిత్రాలను ఐదు గంటల సమయంలో వేసి సమర యోధులకు చిత్రాన్ని వాళ్ళ అర్పించారు. ఎందరో వీరుల త్యాగ ఫలమే నేటి స్వతంత్ర ఫలమని,దేశం కోసం బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి అమరులైన వీరులు,వీరమాతలు ఎందరో ఉన్నారన్నారు. ఈ చిత్రంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధులను భరతమాత చూస్తున్నట్లు చిత్రం వేశానని అన్నారు. ఈ చిత్రం సమరయోధులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.



# స్వాతంత్ర్య పోరులో ముస్లిం వీరులు

**కమాన్ పూర్** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ మంథని బాలికల- 1- జూనియర్ కళాశాల - రాఘవాపూర్ పెద్దపల్లి జిల్లా లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొని క్వాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ పి ఎమ్ ఆర్ ఈ ఐఎస్ కౌన్సిలర్ -జే ఐ హెచ్ -వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామి హింద్ జాతీయ జెండాను ఎగురవేశారు. వారు మాట్లాడుతు సం కుచిత భావాలు గల కొందరు చరిత్ర కారులు 1857, అంతకుముందు. జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో అసువులుబాసిన యోధుల పేర్లను కనుమరుగు చేశారు. వారంతా ముస్లింలు కావడమే అందుకు కారణం. నాటి స్వాతంత్ర్య పోరాటంలో హిందువులతో పాటు ముస్లింలు జతకలిశారు. కానీ, ఏదో నామమా త్రంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి ఒకరిద్దరి పేర్లు తప్ప చెప్పుకోదగ్గ స్థాయిలో ఇతర వీరుల పేర్లు కానరావు. స్వతంత్ర పోరాటంలో నామమాత్రంగా కూడా పాల్గొనని కొన్ని సంస్థల ప్రతినిధులు దేశభక్తి, జాతీయవాదం గురించి మాట్లాడటం విడ్డూరం. ఈ గడ్డలో పుట్టి తమ మాతృభూమి బానిస సంకెళ్లను తెంచేందుకు ప్రాణ త్యాగాలు చేసిన అష్ఫాఖుల్లాఖాన్, హసన్ మోహరీ, టిప్పు సుల్తాన్ తదితరుల చరిత్రను ప్రజలకు తెలి యజేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్న ది. జై హింద్, ఇంక్విలాబ్ జిందాబాద్ లాంటి నినాదాలు కూడా ముస్లిం యోధులు సృష్టించినవే.స్వాతంత్ర్యం కోసం 200 ఏండ్లపాటు ఎందరో యోధులు కులమతాలకతీతంగా వీరోచితంగా పోరాడారు. 1750లలోనే స్వాతంత్ర్యోద్యమానికి అంకురార్పణ జరిగింది. ఈస్టిండియా కంపెనీ పేరు తో వ్యాపార నిమిత్తం దేశంలోకి అడుగుపెట్టిన ఆం గ్లేయులు చాపకింద నీరులా తమ ప్రాబల్యాన్ని పెం చుకున్నారు. ముస్లిం పాలకుల నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ముస్లింలను అధికార పీఠం నుంచి తప్పించి గద్దెనెక్కారు. కోల్పోయిన పీఠాన్ని తిరిగి పొందేందుకు ముస్లింలు ఆంగ్లేయు లకు వ్యతిరేకంగా పోరాడారు. స్వాతంత్ర్య పోరాటా నికి మొదట శంఖం పూరించింది ముస్లింలేనన్నది. దీనిద్వారా తెలుస్తున్నది. 1758లో ముర్షీదాబాద్, బెంగాల్లో సిరాజుద్దాలా తాత అలీవర్దీఖాన్ ఆంగ్లే యులకు వ్యతిరేకంగా పోరాడారు. 1799లో దక్షిణ భారతదేశంలో మైసూరు పులి టిప్పు సుల్తా న్, ఆయన తండ్రి హైదర్ ఆంగ్లేయులతో పోరాడారు. కొందరు స్వదేశీయులు ఆంగ్లేయులతో దేతులు కల పకుండా ఉంటే మన దేశానికి 200 ఏండ్లకు పూర్వమే స్వాతంత్ర్యం లభించేది. తెల్లవాళ్ల నుంచి ఈ దేశానికి విముక్తి కలిగించేందుకు ఎంతోమంది యోధులు తమ రక్తాన్ని చిందించాల్సి వచ్చింది. జైళ్లల్లో మగ్గాల్సి వచ్చింది. ఉరికంబాన్ని ముద్దా. డాల్సి వచ్చింది. ఆస్తులన్నీ ధారపోయాల్సి వచ్చింది. ఇల్లూవాకిలీ వదిలేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి ఈ దేశానికి విముక్తి కల్పించేందుకు తమ దన. ప్రాణా లను మూల్యంగా చెల్లించుకునేందుకు ముస్లింలు ఎప్పుడూ ముందు వరుసలోనే ఉన్నారు.చివరి మొగల్ చక్రవర్తి బహదూరా జఫర్ను బ్రిటిషర్లు రంగూన్ జైలులో బంధించి, కండ్లముందే అతని



నలుగురు కుమారులను గొంతుకోసి చంపే మంజూరు చేయడం వారి త్యాగాలకు నిదర్శనం,శారు. 'చక్రవర్తిగా పాలించిన నాకు రెండడుగుల భూమి కూడా దొరకని దుస్థితి, ఇంతకంటే దురదృష్టవంతులు ఎవరుంటారు' అని తన ఆవేదనను కవి త రూపంలో రాసుకున్నాడాయన. స్వాతంత్ర్యం కో సం ముస్లింలు చేసిన త్యాగాలకు మచ్చుతునక ఇది. ముస్లిం యోధులు అనుభవించిన శిక్షల్లో కాలా పానీ శిక్ష అత్యంత పాశవికమైనది. ఈ కాలాపానీ జైల్లో మగ్గినవారిలో 95 శాతం ముస్లింలే, అందు లోనూ ఉలమాలే అధికం. మౌలానా జాఫర్, మౌలానా విలాయత్ అలీ (రహ్మలై), మౌలానా యాహ్యా (రహ్మలై) లాంటి ఉలమాల పేర్లు ముందువరుసలో ఉంటాయి. కాలాపానీ శిక్షకు భయపడి చాలామంది బ్రిటీషర్లకు కొమ్ముకాస్తూ మహాత్మాగాంధీకి వ్యతిరేకంగా పనిచేసేవారు. గాంధీని హత్యచేసిన వర్గం స్వతంత్ర పోరాటానికి వ్యతిరేకంగా, ఆంగ్లేయులకు అనుకూలంగా పనిచే మౌలానా అబుల్ కలాం ఆజాద్ (రహ్మలై) 'జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆజాద్పై అడుగడుగునా ఆంక్ష లుండేవి, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలించేం దుకు ఆయన సొంతంగా పత్రికను నడిపేవారు. దీన్ని సహించని ఆంగ్లేయులు అల్ హిలాల్ పత్రి కను నిషేధించారు. మౌలానాను బంధించిన అహ్మద్ నగర్ జైలు నేటికీ అందుకు సాక్ష్యంగా నిలు స్తున్నది. మౌలానా హస్రత్ మోహానీ తన కవితలతో ముస్లింలపై ఎంతో ప్రభావం చూపించారు. సింది. కాలాపానీ జైలులో ఎలాంటి శిక్షలు అనుభ వించారో పలువురు ఉలమాలు తమ పుస్తకాల్లో రాసుకున్నారు. మలబార్లో మోప్లా ముస్లింలు కూడా స్వతంత్ర సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. మోప్లా ముస్లిం లను ఆంగ్లేయులు చిత్రహింసలు పెట్టారు. కేరళకు చెందిన 125 మంది ముస్లింలను బ్రిటిషర్లు బంధించారు, వాళ్లను కోర్టులో హాజరుపర్చేందుకు మాల్గా డీలో తీసుకెళ్లారు, 50 మంది పట్టే వాహ నంలో 125 మందిని కుక్కి తలుపులు మూసేశారు. 3 రోజుల ప్రయాణం తర్వాత తలుపు తీసి చూడ గా.. 65 మంది ఊపిరాడక చనిపోయి ఉన్నారు. మిగతా వారంతా స్పృహ తప్పి పడిపోయారు. బతికిన వారిని మద్రాసు కోర్టులో హాజరుపర్చి ఉరిశిక్షవిం చారు. కేరళ ప్రభుత్వం 1971లో వారి త్యాగాలను గుర్తించి మోప్లా యోధుల కుటుంబాలకు పింఛను ఉలమాలు స్వతంత్ర సమరాంగణంలో రాజీలేని పోరాటాలు చేశారని, ఎనిమిది లక్షల మంది బలి దానాలు చేశారని డాక్టర్ తారాచంద్ అనే రచయిత తన గ్రంథంలో రాశారు. ఈ దేశానికి ఎప్పుడు ఆపద వచ్చినా 'మేమున్నా'మంటూ ముస్లింలు ముందుకొచ్చారు. దురదృష్టవశాత్తూ 1947లో దేశ విభజన జరిగింది. ఈ దేశాన్ని విభజించడాన్ని చాలామంది ముస్లింలు తీవ్రంగా ఖండించారు. సింధ్ నుంచి మద్రాసు దాకా అఖండ భారత్ ఉండాలని వారు కోరుకున్నారు. వారిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒకరు. ఢిల్లీ జామా మసీదు వద్ద ఆజాద్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకం. 'మీ. రంతా ఎక్కడికి వెళ్తున్నారు? ఎందుకు వెళ్తున్నాడు? ఈ మసీదు మినార్లు మిమ్మల్ని పిలుస్తున్నాయి. విభజన వల్ల దేశంలోని ముస్లింలు బలహీనపడ తారు' అని నాడు ఆయన చేసిన ప్రసంగం పుస్త కాల్లో నేటికీ నిక్షిప్తమై ఉంది. ఈ దేశ స్వతంత్ర సమ రాంగణంలో ముస్లింల త్యాగాలు చిరస్మరణీయమనే విషయాన్ని అందరూ తెలుసుకోవాలని వారు కొరారు - ప్రతిబ కనబర్చిన విద్యార్థు లకు ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఐషా సిద్దిఖా- కౌన్సిలర్ , అథియా షగిఫ్తా-( జి-ఐ-ఓ-గల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్( సంస్థ),ప్రతినిధి - సన్మానించి,మెమోంటోలు, సర్టిఫికెట్లు బహుకరించారు-కార్యక్రమం లో బోధన, బోధనేతర, సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట సీపీ కార్యాలయంలో
# జెండా వందనం

**సిద్దిపేట** పెద్ద కోడూరు గ్రామ శివారు సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అడిషనల్ డీసీపీ రామచంద్రరావు. జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశమంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు.సిద్దిపేట డిగ్రీ కాలేజ్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. పోలీస్ జవాన్లు నిర్వహించే మీకు మేమున్నామని భరోసా ఇస్తూ, సిద్దిపేట పోలీసులు ప్రదర్శిస్తున్న ఈ కవాతు మనకు నిదర్శనం, సిద్దిపేట రిజర్వ్ ఇన్స్ స్పెక్టరు పూర్ణచందర్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో తమ అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారు. ఆకట్టుకున్న పోలీస్ స్టాల్ మంత్రి స్వయంగా యాంటీ డ్రగ్స్కు వ్యతిరేకంగా సెల్ఫీ దిగారు, మరియు పోలీస్ కళాబృందం మూఢనమ్మకాలపై ప్రదర్శించిన నాటకాన్ని తిలకించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ని పరిశీలించారు. షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ జిల్లా మొత్తం ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా, బీసీ సంక్షేమ శాఖా మరియు పోలీస్ కమిషనర్ కర్రకమ్ములచే ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది. ఈ. కిరణ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ పి. శ్రీధర్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్.కె లతీఫ్, తొగుట సిఐ వి వెంకట్ రెడ్డి, ఎస్ఐ న్ కే యాదమ్మ, ఏఓ ఎం శ్రీనివాస్, ఏఆర్ఎస్ఐ జి మొగిలి నాయక్, హెడ్ కానిస్టేబుల్ హుస్నాబాద్ పిఎస్ ఎస్ సదా వీరయ్య, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ సాయి సుమంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎల్ నర్సింలు, ఎస్ బి కానిస్టేబుల్ వి. మల్లేశం, సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎస్ నాగరాజు, వన్ టౌన్ కానిస్టేబుల్ కె. శ్రీలత, మహిళా కానిస్టేబుల్ గజ్వేల్ కె. మానస, మహిళా కానిస్టేబుల్ కొమురవెల్లి పి నర్సింలు, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సిద్దిపేట ఏ, శ్రీకాంత్, ఐటీ సెల్ కానిస్టేబుల్ ఏ. శ్రీనివాస్, సిసిఆర్బి కానిస్టేబుల్ ఏ. మమత, షీటీమ్ మహిళా కానిస్టేబుల్ జి మధుసూదన్, హోంగార్డు

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు,ఎస్బీ ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, తొగుట సిఐ లతీఫ్, మరియు జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన అద్యక్షుడు ఆగ సురేష్**

మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే ఐజేయు) ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో అమరుల త్యాగం వలన ఏర్పడ్డ స్వాతంత్ర్య భారత దేశం లో మీడియాకు స్వేచ్ఛ ను ప్రభుత్వలు హరిస్తున్నాయని మీడియా, పత్రికలు స్వేచ్ఛగా తమ బావలను వ్యక్త పరిచినప్పుడే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శులు కోశాధికారి మసూద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగే శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ సోహెల్, ఎండి ఆఫ్రోజ్, మహేందర్, ఏసమేని గణేష్, ముత్యాల రమేష్,బొల్లం రాజు, సమీర్, షాహిద్, మోసిన్ మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా( టియూడబ్ల్యూ జే ఐజేయు) సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**కరీంనగర్** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గురువారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ గాడ్స్ వద్ద పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, మరియు కమిషనరేట్ పరిపాలన కార్యాలయం సిపిఓ, వద్ద అడిషనల్ డిసిపి పరిపాలన అండ్ శాంతిభద్రతలు, ఎ లక్ష్మీనారాయణలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాల్లో కమిషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చిత్రసీమలో కొనసాగాలా వద్దా అన్నది ప్రేక్షకుల నిర్ణయం

## ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్

నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరఫున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమ్జ్గ్ర÷న్సీ' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.


# హరీషం శంకర్ ..మార్క్ కనిపించని చిత్రం

## సాదాసీదాగా సాగిన మిస్టర్ బచ్చన్ మూవీ

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈసారి బాక్సాఫీస్ పోటీలో నిలిచిన చిత్రాల్లో 'మిస్టర్ బచ్చన్' ఒకటి. టీజర్, ట్రైలర్లలో రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా కనిపించడం.. పాటల్లో భాగ్యశ్రీ అందచందాలు ఆకట్టుకోవడంతో ప్రేక్షకుల్లో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ బచ్చన్ నమ్మిన విలువల కోసం అవసరమైతే దేశ ప్రధాని మాటకైనా ఎదురు చెప్పేందుకు వెనకాడడు. అతను ఓసారి అవినీతి పరుడైన ఓ పొగాకు వ్యాపారిపై రైడ్ చేసి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని పట్టుకుంటాడు. కానీ, పై అధికారులు బచ్చన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. దీంతో అతను సొంతూరు కోటిపల్లికి వెళ్లి ఆర్కెస్ట్రా ట్రూప్ పెట్టుకుంటాడు. అక్కడే జిక్కీ (భాగ్యశ్రీ)ని చూసి తొలి చూపులోనే మనసు పారేసుకుంటాడు. వీళ్ల ప్రేమను పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిద్దామనుకుంటున్న తరుణంలో.. బచ్చన్‌కు మళ్లీ ఉద్యోగంలో చేరమని ఆదాయపన్ను శాఖ నుంచి ఫోన్ వస్తుంది. దీంతో ఓవైపు పెళ్లి సెట్టయినా తన డ్యూటీలో భాగంగా ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతిబాబు) ఇంట్లో రైడ్ చేయాల్సి వస్తుంది. దేశ చరిత్రలోనే ఆదాయ పన్ను శాఖ చేసిన ఓ అతి పెద్ద రైడ్‌ను ఆధారం చేసుకొని హిందీ రైడ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. హరీష్ ఆ కథనే తనదైన శైలి మార్పులు - చేర్పులతో.. రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోడించి సరికొత్తగా తెరపై చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మాతృకతో పోల్చితే ఈ చిత్ర విషయంలో హరీష్ చేసిన పెద్ద మార్పు.. అక్కడ లేని లవ్‌ట్రాక్‌ను ఇక్కడ జోడించడమే. అదే ఈ సినిమాకి ప్రధాన బలం. ప్రథమార్ధాన్ని నిలబెట్టడంలో.. ప్రేక్షకులకు కావాల్సినంత కాలక్షేపాన్నివ్వడంలో ఈ ట్రాకే ముఖ్య భూమిక పోషించింది. మిస్టర్ బచ్చన్ పేరు వెనకున్న కథ.. ఆ క్యారెక్టర్‌ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం అలరిస్తాయి. బచ్చన్ సస్పెండ్ అయ్యి కోటిపల్లికి చేరడంతో కథ రొమాంటిక్ కోణంలోకి మలుపు తిరుగుతుంది. పాత హిందీ క్లాసిక్స్‌తో ముడిపెట్టి నాయకానాయికల లవ్‌ట్రాక్‌ను నడిపిన తీరు.. వాళ్ల మధ్య నడిచే క్యాసెట్స్ ప్రేమ రాయబారాలు అన్నీ ప్రేక్షకుల్ని వెనకటి రోజుల్లోకి తీసుకెళ్లిపోతాయి. దీనికి తోడు మధ్యలో దొరబాబుగా సత్య చేసే అల్లరి ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం పంచుతుంది. సరిగ్గా విరామానికి ముందు ముత్యం జగ్గయ్య ఇంటిపై రైడ్‌కు వెళ్లడం.. ఆ తర్వాత అక్కడ బచ్చన్ చేసే యాక్షన్ హంగామా.. కథను రసవత్తరంగా మారుస్తాయి. అయితే ప్రథమార్ధంలో కనిపించిన హరీష్ మార్కు మ్యాజిక్ ద్వితీయార్ధంలో సన్నగిల్లింది. ప్రతినాయకుడి అక్రమార్జనను తవ్వితీసే ప్రక్రియలో హీరో బుర్రకు పదును పెట్టే సన్నివేశాలు కొన్ని అయినా ఉంటే బాగుండేది. ఆరంభంలో జగ్గయ్య పాత్రను కరుడుగట్టిన విలన్‌లా చూపించినప్పటికీ.. తన నుంచి బచ్చన్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురవవు. దీంతో కథలో సంఘర్షణ తగ్గింది. మధ్యలో సిద్ధు జొన్నలగడ్డ యాక్షన్ సీక్వెన్స్ కథకు కాస్త ఊపు తీసుకొచ్చినా, ఒక సాధారణ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.




# డబుల్ ఇస్మార్ట్ .. ప్రేక్షకులకు నిరాశే




ఇస్మార్ట్ శంకర్'తో రామ్‌లోని సరికొత్త కోణాన్ని దర్శకుడు పూరి జగన్నాథ్ ఆవిష్కరించారు. ఆ కలయికలో కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. సంజయ్‌దత్ ఇందులో కీలక పాత్ర పోషించడం సినిమాకి మరింత ఆకర్షణగా నిలిచింది. బిగ్ బుల్ (సంజయ్‌దత్) విదేశాల్లో విలాసాలతో జీవిస్తూ చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతుంటాడు. భారతదేశాన్ని ముక్కలు చేయాలనేది అతని కల. అతని కోసం ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'రా' వేట కొనసాగుతూ ఉంటుంది. ఇంతలో బిగ్‌బుల్ మెదడులో కణితి ఉందని, దాని ప్రభావంతో కొన్ని నెలలు మాత్రమే బతికే అవకాశం ఉందని వైద్యులు చెబుతారు. మరో వందేళ్ల ప్రణాళికలతో బతుకుతున్న బిగ్ బుల్ తాను చనిపోకూడదని, ఎలాగైనా బతకాలనుకుంటాడు. అందుకు మార్గాల్ని అన్వేషించినప్పుడు మెదడులో చిప్ పెట్టుకుని హైదరాబాద్‌లో జీవిస్తున్న ఒకే ఒక్కడు ఇస్మార్ట్ శంకర్ (రామ్) పేరు తెరపైకొస్తుంది. బిగ్ బుల్ మెమొరీస్ అన్నీ కాపీ చేసి, ఇస్మార్ట్ శంకర్ మెదడులోని చిప్‌లో పేస్ట్ చేస్తారు. దాంతో శరీరం ఇస్మార్ట్ శంకర్‌ది అయినా, ఆలోచనలన్నీ బిగ్ బుల్‌వే కాబట్టి అతనికి మరణం ఉండదనేది వాళ్ల ప్లాన్. మరి ఇస్మార్ట్ శంకర్‌లోకి బిగ్ బుల్ ఆలోచనలు వచ్చాక ఏం జరిగింది?ఇస్మార్ట్ ఎలాంటి లక్ష్యంతో ఉంటాడు?అతని సొంత జ్ఞాపకాలు, అతని ప్రేమ, లక్ష్యాలు ఏమయ్యాయి అన్నది చిత్ర కథ. ఇస్మార్ట్ శంకర్' కొనసాగింపునకు తగ్గ సరకున్న కథనే రాసుకున్నాడు పూరి జగన్నాథ్. ఒక లక్ష్యంతో ఉన్న కథానాయకుడి మెదడులోకి మరో వ్యక్తి వస్తే ఎలా అనే కాన్‌ఫ్లిక్ట్ తొలి సినిమాకి దీటుగానే అనిపిస్తుంది. మరోవైపు ఇస్మార్ట్ పాత్రకు బ్రాండ్‌గా మారిపోయిన రామ్ ఉండనే ఉన్నాడు. ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని ఎక్కువ జాగ్రత్తపడ్డారో లేక, తన పాత సినిమాల్ని గుర్తు చేయాలనుకున్నాడో తెలియదు. అర్థవంతంగా లేని అలీ ట్రాక్‌తోనూ.. తన శైలి వేగం, పదును లేని కథనంతో చాలా చోట్ల సన్నివేశాల్ని పూరి జగన్నాథ్ సాగదీశాడు. పోశమ్మ కథని పరిచయం చేస్తూ సినిమా మొదలవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే హీరో ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురు చూస్తున్నాడని, ఇదొక ప్రతీకార కథ అని అర్థమైపోతుంది. తొలి సన్నివేశంలోనే దాదాపుగా కథ రివీల్ అయిపోయి, చాలాసేపు అక్కడే ఆగిపోతుంది. తెరపై పాత్రలు పరిచయం అవుతుంటాయి, సన్నివేశాలు సాగిపోతుంటాయి తప్ప ప్రేక్షకుడికి మాత్రం ఎలాంటి అనుభూతి కలగదు. రామ్ పోతినేని తన బ్రాండ్ ఇస్మార్ట్ నటనతోనూ, హీరోయిన్‌తో కలిసి చేసే అల్లరే కాస్త ఉపశమనం. మరోవైపు బోకా పాత్రలో అలీ పరిచయం, విచిత్రమైన వేషధారణ కొద్దివరకు హాస్యం పంచినా, ఆ ట్రాక్ సాగుతున్న కొద్దీ ప్రేక్షకులకు చికాకు తెప్పిస్తుంది. ద్వితీయార్ధంలోనైనా మలుపులేమైనా ఉంటాయేమోనని ఎదురు చూస్తే అక్కడా నిరాశే. హీరో ఎందుకు ప్రతీకారంతో రగిలిపోతుంటాడో, బిగ్ బుల్ ఇండియా రాక వెనక ఎవరున్నారో రివీల్ అయ్యే అంశాలు తప్ప మరేదీ ఆకట్టుకోదు. ద్వంద్వార్థాలతో కూడిన చాలా సంభాషణలు, కొన్ని పాత్రల హావభావాలు చాలా చోట్ల ఇబ్బంది పెడతాయి. మదర్ సెంటిమెంట్ పర్వాలేదనిపిస్తుంది. మెమొరీ కాపీ, పేస్ట్ అంటూ కథ రాసుకున్న పూరి జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల్ని, కొన్నిచోట్ల అపరిచితుడు పాత్రని పేస్ట్ చేసి సినిమా తీశాడేమో అనిపిస్తుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో రామ్‌ని చూసినప్పుడు అతని కోసమే పుట్టిన పాత్ర అనిపించింది. మరోసారి ఆ పాత్రపై తన ప్రభావం చూపించాడు రామ్. హుషారైన మేనరిజమ్స్, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో మరోసారి అదరగొట్టాడు. ఈసారి కొన్నిచోట్ల సెంటిమెంట్ కూడా పండించి తన పాత్రకి పూర్తి న్యాయం చేశాడు. కావ్య థాపర్ అందంగా కనిపించింది. పూరి సినిమా హీరోయిన్ అనిపించుకుంది. డ్యాన్స్, యాక్షన్ సన్నివేశాల్లోనూ ప్రభావం చూపించింది. సంజయ్‌దత్ పాత్ర గురించి చెప్పుకోవల్సినంత ఏమీ లేదు. నటన పరంగా ఆయన తక్కువ చేసిందేమీ లేదు కానీ, ఆ పాత్రలోనే బలం లేదు. పూరి సినిమాల్లో అలీ చేసే ట్రాక్‌లు చాలాసార్లు ఫలితాన్నిచ్చాయి. కానీ ఈ సినిమాలో ఆ ట్రాక్ సాగదీతగా అనిపిస్తుంది. మకరంద్ దేశ్‌పాండే, గెటప్ శ్రీను, ఝాన్సీ, ప్రగతి తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతిక విభాగాల్లో మణిశర్మ సంగీతం, జియాని గియాన్నెలి, శ్యామ్ కె.నాయుడు ఛాయాగ్రహణం మెప్పిస్తాయి. పాటల చిత్రీకరణ, పోరాటాలు కూడా మెప్పించే అంశాలే.

# తెలంగాణ సంస్కృతికి దగ్గరగా పొట్టేల్

మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో నటిగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ భామ అనన్య నాగళ్ల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పొట్టేల్. 'సవారీ' ఫేం సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి మేక సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు తన కుటుంబంతో దిగిన లుక్ ఒకటి షేర్ చేస్తూ.. ఈ మూవీని దసరా కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే విడుదల తేదీ ఎప్పుడనేది క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పొట్టేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం లాంటి విషయాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.